RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :04 పేజీలు : 6 బుధవారం 28 మే 2025

## మహానాడులో మహిళలకు గుడ్ న్యూస్

మన సాక్షి గొంతుక డెస్క్ వచ్చే ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.ఏడాది కింద రాష్ట్రంలో సంక్షోభం నెలకొందని తెలిపారు. ఇప్పుడు ప్రజల్లో అశాంతి తగ్గిందన్నారు. కూటమి పాలనతో చీకటి తొలగిపోయిందని అన్నారు. అన్న క్యాంటీన్ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం..దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్సిలిండర్లు ఇస్తున్నాం.. డీఎస్సీ నోటిఫికేషన్ఇచ్చాం.. మళ్లీ స్కూళ్లు తెరిచే లోపల ఉద్యోగాలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఎన్ని ఇబ్బందులున్నా సూపర్సిక్స్హామీలను నెరవేరుస్తామని అన్నారు.




## జాగృతి నేతలతో కవిత సంచలన భేటీ



మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి నేతలతో సమావేశం అయ్యారు. సింగరేణి ప్రాంతానికి చెందిన జాగృతి నేతలు ఈ రోజు బంజారాహిల్స్లోని కవితనివాసానికిభారీగాతరలివచ్చారు.వారితో సమావేశమై కవిత పలు అంశాలపై చర్చిస్తున్నారు. తాజా రాజకీయపరిణామాలపై వీరు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీలో పరిణామాలపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ తండ్రి కేసీఆర్ కు కవిత లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత కొత్త పార్టీ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..



మన సాక్షి గొంతుక డెస్క్ రుతు పవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, సెంట్రల్ కోస్తా, తెలంగాణ, రాయలసీమ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉంటుంది.జూన్ రెండో వారం నుంచి రెండు రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు పడనున్నాయి.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అంతటా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం, రాబోయే 24 గంటల్లో పశ్చిమ-మధ్య దానిని ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది.ఈ పరిణామం వల్ల రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.నైరుతి రుతు పవనాలు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించాయి. ఫలితంగా ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. దీనికితోడు బంగాళాఖాతంలో ఏర్పడి అల్పపీడనం క్రమంగా బలపడనుంది. మరో రెండ్రోజుల్లో వాయుగుండంగా మారనుందని ఐఎండీ హెచ్చరించింది.

## ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

మన సాక్షి గొంతుక డెస్క్ ఈ సందర్భంగా ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి మరి తెలుసుకున్నారు.ఇక, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోంది అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు.



## ఆరోపణ నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధం




మన సాక్షి గొంతుక డెస్క్ జగన్కు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ విసిరారు. ఉరసా కంపెనీకి ఎకరం 99 పైసలకు కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా అని స్పష్టం చేశారు.మీడియాతో చిట్ చాట్ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం పరిశ్రమలను తరిమేసింది. ఉరసా సంస్థకు 99పైసలకు ఎకరా భూమి ఇచ్చినట్లు జగన్ నిరూపిస్తే, రాజీనామా కు నేను సిద్ధం. టీసీఎస్కు 99 పైసలకు ఇచ్చాం, ఉరసాకు మార్కెట్ ధరకే భూములిచ్చాం. విశాఖలో 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేము. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేస్తోంది. మద్యం కుంభకోణం లో జగన్ వైఖరి దొంగే దొంగా దొంగా అన్నట్లు ఉంది. రాష్ట్రానికి ఇక పరిశ్రమలు వస్తాయే కానీ ఒక్కటీ బయటకు పోదు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోవటానికి ఏపీలో ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం లేదు..అని మంత్రి లోకేశ్ విమర్శించారు.



## 19 ఏళ్ల కలను నెరవేర్చిన సీఎం

మన సాక్షి గొంతుక డెస్క్ వరంగల్కు చెందిన బి.రాజశ్రీ 19 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కారుణ్య నియామకం కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు.రాజశ్రీ ని హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్గా నియమిస్తూ.. ఆ కుటుంబంలో సంతోషం నింపారు.రాజశ్రీ తండ్రి బి.భీమ్ సింగ్ 1996 సెప్టెంబర్ 24న విధి నిర్వహణలో ఉండగా ఎన్కౌంటర్లో ప్రాణాలు కోల్పోయారు. తండ్రి మరణంతో కారుణ్య నియామకానికి రాజశ్రీ దరఖాస్తు చేశారు. అయితే అప్పటి ప్రభుత్వాలు వివిధ కారణాలు చూపుతూ ఉద్యోగాన్ని నిరాకరించాయి.

బుధవారం 28
మే 2025

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కార్పొరేట్ స్కూల్లలో చదువు కొలమానం కాదు... మంజుల పత్తిపాటి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 27 హైదరాబాద్ చదువు చదువుకునుటకు ఆసక్తి, జ్ఞాపకశక్తి చాలు అని కార్పొరేట్ స్కూళ్ళల్లో ర్యాంకులు విజ్ఞానానికికొలమానం కాదని గుర్తించండి అని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల అన్నారు.విద్యార్థులలో ప్రతిభను వెలుగులోకి తెచ్చే విధానం కావాలి అని గుర్తించండి.చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో.కార్పొరేట్ స్కూళ్లు పూట పూటకు పరీక్షలు పెట్టివిద్యార్థులను యంత్రాల్లా తయారు చేస్తూ చదువాలి అన్న ఆసక్తి లేకుండా చేస్తున్నాయి. అని ఆమె అన్నారు.సమయస్ఫూర్తిలేని చదువులు మనకెందుకుచదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో అని ఆమె అన్నారు.కార్పొరేట్ స్కూళ్లు బండెడు హోమ్ వర్క్ ఇచ్చి చిన్నారుల చిట్టి మెదడుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి.విలువలు నేర్పిన విద్య చిన్నారులకు కావాలి.చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో.కార్పొరేట్ స్కూళ్లు అధునాతన బిల్డింగ్స్ చూపిస్తూడాంబికత్వం ప్రదర్శిస్తూ అధిక ఫీజులు వసూలుచేస్తూస్పెషల్ క్లాసులు అంటూ గంటల కొద్దీ పాఠాలు చెప్తూ పిల్లల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారు.చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో.కార్పొరేట్ స్కూళ్లు వసూలు చేసే అధిక ఫీజుల వల్లతల్లితండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోయి పిల్లల భవిష్యత్తు మద్యలోనే తుంచేస్తున్నారు. అన్నారు.చదువుకొనకండి కార్పొరేట్స్కూళ్ళల్లోచదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో. అని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## అన్నలకు రాజ్యాంగం మీద, చట్టాల మీద గౌరవంఉందా లేదా..?

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 27 హైదరాబాద్ ఆ రాజ్యాంగం, ఆ చట్టం ప్రకారం మనుషులను ప్రభుత్వాలే కాల్చి చంపొచ్చా.శవాలను ఇంటోళ్లకు ఇవ్వొద్దని రాజ్యాంగంలో రాసుందా.అనాథ శవాల గురించి పేపర్ లో ప్రటకన ఇచ్చి... చెడిపోకుండా భద్ర పరిచి.. ఎవరూ రాకుంటే కొన్ని రోజుల తర్వాత అంత్యక్రియలు చేస్తారు. ఇక్కడ ఇంటోళ్లు వచ్చినా ఎందుకివ్వలేదు. సామాన్య ప్రజల మెదళ్లను కలవర పరుస్తున్న ప్రశ్న అని చెప్పవచ్చు.కోర్టులు చెప్పినా శవాలను ఇవ్వకుంటే..ఎవరు చట్టాలను లెక్కచేయనట్టు. ప్రభుత్వ పెద్దలకు న్యాయస్థానాలపై ఉన్న గౌరవం ఇదేనా..మనుషులను ఎన్ కౌంటర్ చేసి శవాల ముందు డ్యాన్సులు చేయాలని చెప్పిన చట్టమేది.రాజ్యాంగబద్దంగా శాంతి చర్చలు చేద్దామనడం రాజ్యాంగ విరుద్ధమా.శత్రు దేశాలతో చర్చలకు ఒప్పుకునే రాజ్యాంగం.. సొంత పౌరులతో చర్చలను వద్దంటుందామార్చి 31 వరకు అందర్ని చంపేస్తామని బహిరంగంగా పదే పదే ప్రకటించడం రాజ్యాంగబద్దమేనాఅమెరికా పెద్దలు చెబితే యుద్ధం ఆపేశినప్పుడు..దేశంలో కోట్ల మంది ప్రజలు కోరినా శాంతి చర్చలు చేయొద్దని ఏ చట్టంల రాసుందిఆదివాసీలను చంపేశి.. అడవుల నుంచి తరిమేసి అపారమైన ఖనిజ సంపద కార్పొరేట్ కంపెనీలకు ఇవ్వాలని మన రాజ్యాంగంలో ఎక్కడ రాసుంది.జనంలో ఉండి రాజ్యాంగం ఇచ్చిన హక్కుతో ప్రశ్నించిన సాయిబాబా, రవరరావు లాంటోళ్లను ఏండ్ల తరబడి ఎందుకు జైల్లో పెట్టినట్టు.ఎకరాల్లో సమాధులు కట్టొచ్చుగాని.. ఆరు అడుగుల జాగల స్థూపాలు కట్టొద్దని చట్టంల ఎక్కడ రాసుంది.మీకు సుట్టమైన చట్టం.. మిగతావారికి చట్టమైతే చాలు. అని ప్రజలు గొంతెత్తి అరుస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు మానవతా దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## మావోయిస్టుల పేరుతో మాజీ ఎమ్మెల్యే సోదరుడి కుమారుడిని చంపుతామని బెదిరింపు లేఖ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 27 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడు కూన రవీందర్ కుమారుడిని చంపుతామని రాసిన బెదిరింపు లేఖను పోలీసులు గుర్తించారు. ఈ లేఖతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా కలకలం రేగింది. కూన రవీందర్ ఇంటి ముందు వస్తువులను ఓ వ్యక్తి ధ్వంసం చేసి అక్కడే ఉన్న కారుపై ఎరుపు రంగు టవల్ మావోయిస్టులు పేరుతో ఉన్న లేఖ ను పెట్టి వెళ్లిపోయాడు. 50 లక్షలు ఇవ్వకపోతే ఎమ్మెల్యే ఇల్లుతో సహా రెండు ఇండ్లను బాంబులు పెట్టి పేల్చుతామని ఆ లేఖలో బెదిరించారు. అక్కడే ఉన్న సిసి ఫుటేజ్ నీ పోలీసులు పరిశీలించగా సదరు వ్యక్తి మాస్కు ధరించి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.ఈ విషయమై కూన రవీందర్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జీడిమెట్ల పోలీసులు తెలిపారు.

## సూరారం కార్పొరేటర్ సత్యనారాయణ పై కేసు నమోదు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 27 హైదరాబాద్ సూరారం కార్పొరేటర్ సత్యనారాయణ పై కేసు నమోదు అయినట్లు జీడిమెట్ల పోలీసులు తెలిపారు. ఓ ఇంటి అమ్మకం విషయంలో కార్పొరేటర్ సత్యనారాయణ తలదూర్చి ఇంటిని కొన్న అంజన్ గౌడ్ అనే వ్యక్తిపై కార్పొరేటర్ తన మనుషులతో బెదిరింపులకు పాల్పడ్డారని మనస్థాపం చెందిన అంజన్ గౌడ్ స్థానిక లాల్ సాహెబ్ గూడాలోని అడవి ప్రాంతంలో ఆత్మహత్యకు ప్రయత్నించాడని ఈ మేరకు బాధితుడు తన స్నేహితుడు లక్ష్మణ్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా లక్ష్మణ్ పోలీసులకు సమాచారం ఇచ్చారని జీడిమెట్ల పోలీసులు వెళ్లి ఆ ఆత్మహత్యను అడ్డుకున్నారని బాధితుని ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ సత్యనారాయణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీడిమెట్ల పోలీసులు తెలిపారు.

## నగరములో నకిలీ ఆపిల్ ఫోన్ ల విక్రయాలు... గుట్టు రట్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 27 హైదరాబాద్ పోలీసులు, కమిషనర్ టాస్క్ ఫోర్స్ సెంట్రల్ జోన్ తో కలిసి, జగదీష్ మార్కెట్, అబిడ్స్‌లోని బహుళ మొబైల్ యాక్సెసరీ దుకాణాలపై దాడి చేసి, నకిలీ ఆపిల్ ఉత్పత్తులను అమ్ముతున్నందుకు నలుగురు దుకాణ యజమానులను అరెస్టు చేశారు.నిందితులు ఆపిల్ లోగోలు మరియు ప్యాకేజింగ్‌ను చట్టవిరుద్ధంగా ఉపయోగించి ఇయర్‌పాడ్‌లు, పవర్ బ్యాంకులు, యు ఎస్ బి కేబుల్‌లు మరియు బ్యాక్ కవర్లు వంటి నకిలీ ఉపకరణాలను విక్రయిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ సమయంలో ?1.01 కోట్ల విలువైన నకిలీ ఉత్పత్తులను స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ప్రాథమిక దర్యాప్తులో ఈ వస్తువులను ముంబై నుండి మార్కెటింగ్ ఏజెంట్ల ద్వారా తీసుకువచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. తదుపరి విచారణ కోసం నిందితులను అబిడ్స్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. టాస్క్ ఫోర్స్‌కు అందిన విశ్వసనీయ నిఘా ఆధారంగా సోదాలు జరిపినట్లు తెలుస్తుంది

## కేంద్ర, ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై, రైతాంగ పోరాటాలను ఉధృతంగా చేస్తాం..

### అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు మద్రెడ్డి వెంకటరెడ్డి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 27హైదరాబాద్ ఎంసిపిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలు 26,27 మరియు 28 తేదీలలో పోగుల ఆగయ్య నగర్ (సాయి కన్వెన్షన్ హాల్ శివనగర్) లో జరుగుతున్న సందర్భంగా లిరెండవ రోజు మంగళవారం రైతు ర్యాలీ భారీ ప్రదర్శనను జాతీయ ఉపాధ్యక్షులు మద్రెడ్డి వెంకటరెడ్డి పోచమ్మ మైదానంలో జెండా ఊపి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులకు ఇవ్వాల్సినటువంటి రుణమాఫీలను ఎత్తి వేసేకుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకపక్క జై కిసాన్ అని అనుకుంటూనే దాదాపు దేశంలో ఏడు లక్షల పైగా రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణమైందని వారు ధ్వజమెత్తారు రైతు లేనిదే రాజ్యం లేదని, రైతే రాజు అని పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు రైతుల చావుల మీద రాజకీయాలను చేయడం తప్ప వారి కుటుంబాలకు ఎలాంటి అండదండలు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఢిల్లీ నడిబొడ్డు దేశ రైతులందరూ కేంద్ర ప్రభుత్వంపై 13 నెలలపాటు పోరాట







నిర్వహిస్తే వాళ్ల చావులకు కారణమైన కేంద్ర ప్రభుత్వం కనీస నివాళులర్పించకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ కంపెనీలకు తొత్తుగా పనిచేయడం కోసమే కుట్రలు చేస్తుందని వారు తెలిపారు. ఇలాంటి విధానాలను అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే రైతులకు రైతుల పంటలకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు చేయాల్సింది పోయి రైతులను విస్మరిస్తూ ముందుకు పోవడం బాధాకరమన్నారు. కోట్లాది రూపాయలు వివిధ అభివృద్ధి కార్యక్రమాల మీద ఖర్చు చేస్తున్న ప్రభుత్వం రైతులకు ఎందుకు ఖర్చు చేయడం లేదని ప్రశ్నించారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు ఇవ్వాల్సిన రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయకపోవడం అదేవిధంగా ఎకరానికి 15000 పెట్టుబడి సహాయం అందించకపోవడం వృద్ధులకు పెన్షన్ పూర్తిస్థాయిలో అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అనేక హామీలను గుప్పిచ్చి ఓట్లు వేసుకొని గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేను మూట కట్టుకోవడం వలన పంచలు తడిసిన మూలంగా పంచాయతీ ఎన్నికలు జరపడానికి పంచలు తడుపుకుంటున్న ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముద్ర వేసుకుంటుందని వారు అన్నారు అలాగే గత కెసిఆర్ విధానాలు వల్లనే రాష్ట్రం దివాలా తీసినది వాస్తవమైనప్పటికీ ఈ ప్రభుత్వం దాన్ని సరి చేయడం మరచి మాటలు మాట్లాడడం తప్ప ఆచరణలో విఫలం అవుతుందని తెలిపారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసే రైతులకు ఇవ్వాల్సిన రుణమాఫీ పెట్టుబడి సాయం అందించాలని కోరారు ఈ రైతు ర్యాలీ ప్రదర్శనలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు రైతు నాయకులు చంద్రశేఖర్ సింగతి సాంబయ్య, పానుగంటి నరసయ్య బలుసుకూరీ నరసయ్య బాసిపాక రమేష్ కుశ సంపత్ వీరమల్లు రాజు మాదం తిరుపతి తాటికొండ రవి మాలోతు రాజేష్ నాయక్ రాకేష్ సూరి శేఖర్ తో పాటు దాదాపు వెయ్యి మంది రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గాల పక్షంలో కీలక అడుగు

### వైస్ ప్రెసిడెంట్లుగా విజయ్ కుమార్, నర్సింహ నియామకం

### శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీసెల్‌లో సంచలనాత్మక నియామకాలు

శంషాబాద్, మే 27 (మన సాక్షి గొంతుక):



శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. పోసిరెడ్డిగూడకు చెందిన విజయ్ కుమార్, చిన్న గోల్కొండకు చెందిన నర్సింహను వైస్ ప్రెసిడెంట్లుగా నియమించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లనగ్రోవిల సంజయ్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచమల్ల గణేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాచమల్ల జగన్ లు కలిసి నియామక పత్రాలను అందజేశారు.ఈ వేళ మున్సిపల్ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు మణికంఠ యాదవ్, అజయ్, బాలస్వామి, మనోహర్ యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్, నర్సింహ మాట్లాడుతూ "రాహుల్ గాంధీ నాయకత్వంపై మా పూర్తి విశ్వాసం ఉంది. అంబేద్కర్ స్ఫూర్తితో పని చేస్తూ ఎస్సీ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం. ప్రజల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడమే మా లక్ష్యం," అని తెలిపారు.మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బలహీన వర్గాల పక్షంలో నిలబడింది. గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు ఎస్సీ సెల్ కార్యకలాపాలను మరింత పటిష్టంగా రూపొందించేందుకు ఈ నియామకాలు దోహదపడతాయి. కొత్త నాయకులు నిబద్ధతతో పనిచేస్తారని నమ్మకం ఉంది," అని అన్నారు.

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 28 మే 2025

# 184 కోట్ల రూపాయల మంజూరుపై బీసీ మహాసభ హర్షం




షాద్ నగర్, మే 27 (మన సాక్షి గొంతుక): తెలంగాణ బీసీ మహాసభ సభ్యులు తమ నాయకత్వంలోని పెద్ద విజయం అయిన 184 కోట్ల రూపాయల చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ మహాసభ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యూసెట్ శ్రీనివాస్, యువత విభాగం అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షుడు మంగ అశోక్ పాల్గొన్నారు. ఈ సన్మానంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. బీసీ మహాసభ నాయకులు తమ సభ్యులకు స్పష్టంగా చెప్పారు "ఎన్నో సంవత్సరాల పాటు ప్రజలు ఎదురుచూసిన ఈ రైల్వే బ్రిడ్జ్ ప్రాజెక్టు ఇప్పుడు 184 కోట్లతో మంజూరు చేయబడినందుకు సంబరాలు జరుపుకుంటున్నాము. ఈ ప్రాజెక్టు ద్వారా షాద్ నగర్ పట్టణం, చటాన్‌పల్లి మరియు సమీప గ్రామాలు భారీ ప్రయోజనాలు పొందనున్నాయి. ఇది మా వర్గానికి, ప్రజలకు అభివృద్ధి వైపు ఒక కొత్త కదలిక" అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్కూల్స్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరాటే చెన్నయ్య, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొడిచెర్ల యాదయ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కూతలి వేణుగోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల చైతన్యానికి

## 'గ్రామ బాట' మాస్ ఉద్యమం ఉత్సాహంగా

### బీసీల ఐక్యతే భవిష్యత్తు సాధనకు మార్గం



శంషాబాద్, మే 27 (మన సాక్షి గొంతుక): బీసీల హక్కుల సాధన కోసం మన ఆలోచన సాధన సమితి (మాస్) చేపట్టిన గ్రామ బాట కార్యక్రమం మంగళవారం శంషాబాద్ మండలం నర్కూడ రోడ్డులోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి పంతంగి విఠలయ్య అధ్యక్షత వహించగా, రాళ్లబండ పవన్ కుమార్ ఆధ్వర్యం తీసుకున్నారు. మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు, గడ్డం నరసింహ గౌడ్‌లు మాట్లాడుతూ, "బీసీలు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే ఉద్యమమే మార్గం. గ్రామాల వద్దన వెళ్లి ప్రజల్లో చైతన్యం నింపాలి. మాస్ చేపట్టిన కార్యక్రమం మంచి స్పందన పొందుతోంది. ఈ ఉద్యమం బీసీల ఐక్యతకు ఒక దిక్సూచి అవుతుంది" అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మనోజ్ ముదిరాజ్ వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి, "బీసీలు తాము ఉన్న స్థితి గమనించాలి. ఇప్పటికీ ఎన్నో రంగాల్లో వెనుకబడి ఉన్నాం. కానీ మాస్ చేస్తున్న గ్రామ బాట కార్యక్రమం మాలో నమ్మకం నింపుతోంది. బీసీ వర్గాలు ఐక్యంగా ముందుకు వస్తే ఎవ్వరూ ఆపలేరు. మాస్ దీపం వెలిగిస్తోంది. ప్రతి గ్రామానికీ దీపం తీసుకెళ్లాలి" అన్నారు. కార్యక్రమంలో మాస్సు నాయకులు చేవెళ్ల ప్రసాద్, పంతులు చెన్నయ్య, సిద్దులు, రమేశ్వరయ్య, దనరాజ్ యాదవ్, అశోక్ రజక, బాల మల్లేష్, గణేష్, అక్కి నర్సింహులు, నేరెళ్ల దేవేందర్, ఆవుల వెంకట్ యాదవ్, గోద మల్లికార్జున్, పెద్దవురా బ్రహ్మయ్య, నాంపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్ ఆర్థిక సహాయం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి
గత కొన్ని రోజులుగా చైతన్యపురి డివిజన్ కాలనీలో నివాసం ఉంటున్న డా. శ్రీధర్ సోదరుడు, గోపాల్ ముక్కు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని కాలనీ వెల్ ఫేర్ సభ్యులు రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్, కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్ లకు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం శివ ప్రకాష్, అతని మిత్రులు బాధితుడికి రూ. 41 వేలు అందజేశారు. అనంతరం శివ ప్రకాష్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితుడి చికిత్స కొరకు మల్లారెడ్డి క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడతానని హామీ ఇచ్చాడు. బాధితుడు శివ ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపాడు.

# భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి
భావితరాల కోసం ప్రతి ఒక్కరూమొక్కలు నాటాలని శంకర్పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా హరితసేన మండల ఇన్చార్జిగా మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామానికి చెందిన గొల్ల మల్లేశంను నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీతో కలిసి మల్లేశం మొక్కలు నాటారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత పర్యావరణం దెబ్బ తినడంతో వింత వ్యాధులు అంటువ్యాధులు ప్రబలుతాయని వీటిని అరికట్టాలంటే సమిష్టిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతే కాకుండా విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయి అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. హరితసేన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ కు మల్లేశం ధన్యవాదాలు తెలియజేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన మండల ఇన్చార్జిగా నియమించినందుకు కో ఫౌండర్ రాఘవేందర్, సెక్రెటరీ అమృతలాల్, మాజీ ఎంపీపీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, జాంగిర్ ఖాన్, మహేందర్ రెడ్డి, సంజయ్, ఇంద్రసేనారెడ్డి, వెంకటరామిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.



# డీ.ఎస్సీ నోటిఫికేషన్ పై త్వరగా నిర్ణయం తీసుకోవాలి

మన సాక్షి గొంతుక న్యూస్/హైదరాబాద్: టెట్ నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలు తేదీలు కూడా ఇచ్చినందున గతంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు మరియు ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన పూర్తి స్థాయి ఖాళీలు కలిపి 10 వేల టీచర్ పోస్టులకు డీ.ఎస్సీ జారీ చేయాలని అలాగే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు మోడల్ స్కూల్ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర డి.ఎడ్,బి.ఎడ్ అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు విద్యాశాఖ అధికారులనుకలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి మరియు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. టెట్ పరీక్షల షెడ్యూల్ జిల్లాల వారీగా త్వరగా ఇచ్చి పరీక్ష కేంద్రాలు అభ్యర్థులు ఇచ్చిన తొలి మరియు రెండవ ఆప్షన్స్ ప్రకారమే కేటాయింపు చేయాలని తెలంగాణ రాష్ట్ర డి.ఎడ్ బి.ఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరీశ్, వీరబాబు, రమణ చారి కలిసి విజ్ఞప్తి చేశారు.




## అర్హులకు మాత్రమే రాజీవ్ యువ వికాసం పథకం

# వచ్చేలా కృషి చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం అర్హులకు మాత్రమే వచ్చేలా కృషి చేయాలని జనగామ పట్టణ బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షులు జాయ మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్, మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కోసం అప్లికేషన్ చేసుకున్న వారందరికీ సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలని బీసీ సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కూడా సిబిల్ స్కోర్ ప్రామాణికంగా తీసుకోవద్దని చెప్పడం జరిగిందన్నారు. కానీ అధికారులు సిబిల్ స్కోర్ చూస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కావున సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేసే విధంగా చూడాలని కోరారు. నిజమైన అర్హులను గుర్తించి రాజీవ్ యువ వికాస పథకం వర్తింపచేయాలని పైరవీలకు తావు లేకుండా చూడాలని కోరడం జరిగింది. అర్హులైన వారి జాబితాను ముందుగానే ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం తర్వాత విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎదునూరి రవీందర్, మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, గుజ్జుల మధు, దేవర సత్యనారాయణ , వికలాంగుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు మేకల సమ్మయ్య, జాంగిర్ తదితరులు ఉన్నారు



# రాజ్యాంగ స్ఫూర్తి రమాబాయి అంబేద్కర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: రాజ్యాంగాన్ని రాయాలంటే జ్ఞానం కావాలి విశ్వ జ్ఞానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందారంటే తన సతీమణి రమాబాయి అంబేద్కర్ తను కూలి పని చేసి వచ్చిన డబ్బులను తన భర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పంపించి పై చదువులు చదివించిన త్యాగశీలి రమాబాయి అంబేద్కర్ అని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ అన్నారు. పట్టణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 90 వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రమాబాయి అంబేద్కర్ తన కుటుంబం సర్వస్వం సమాజ సేవకే అంకితం చేశారు. నేడు సర్వసత్తాక సామ్యవాద సార్వ భౌమాధికార గణతంత్ర రాజ్యాంగం ద్వారా సర్వ హక్కులు పొందుతున్నామంటే అంబేద్కర్ ను నడిపించడంలో ఆమె త్యాగం ఎంతో ఉందని డాక్టర్ జేరిపోతుల పరశు రామ్ వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సలహాదారులు మల్లి గారి రాజు, నాయకులు పిడుగు ఆశీర్వాదం, తిప్పారపు ప్రసాద్, తాళ్ల పెల్లి ఎల్లేష్, బొట్ల రమేష్, కొమ్మ గళ్ళ ఎల్లయ్య, యస్. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

